DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 25-04-2026

## ఆర్‌టిసి కార్మికుల నిరసన..



- మణుగూరు డిపో ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలిపిన
- డిపో వద్ద నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కార్మికుల ర్యాలీ, మానవహారం..

5

రాష్ట్రం లో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యాని ఫెస్టోలో అంశాలను తక్షణ మే నెర వేర్చాలనే డిమాండ్ తో ఆర్టీసీ కార్మికులు గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే.



# గొత్తెకోయలగూడెంపై, ఎస్పీ కేకన్
# ప్రత్యేక దృష్టి...!!

- గొత్తెకోయలు అడవినరికితె భవిష్యత్ ఆగమె...
- అడవులె అధారం.. మానవుని జీవితం..
- అడవులను నరికితె అందరి భవిష్యత్తు అందకారమె...
- సమస్యలు చెప్పితె పరిష్కరిస్తాము...
- మీపిల్లలను చదివించి విజ్ఞాన వంతుల్నిచేయండి...
- పిల్లలకు చదువుకునె సామాగ్రి పంపిణి...
- గొత్తెకోయలతొ కలిసి ఎస్పి సాపక్తి భోజనం...

గొత్తొకోయగూడెంలపై ములు గుజిల్లాఎస్పీకేకన్ ప్రత్యేక దృష్టి పెట్టారు,జిల్లాలోని అన్ని మండలాల్లోని అడవుల సమీపంలొ వాగులు.. తొగులవెంబడి గుడిసెలు వేసుకుని నివశి స్తున్నారు,సమస్యలతొ సతమతం అవుతున్నారు ఎవరికి చెప్పుకునె విధంగా అవగాహన లేకుండా పోయింది చదువు రాక సామాజికపరిజ్ఞానం తెలవక అమాయకంగా జీవిస్తున్నరు. అధికారులు కూడవాల్ల మొర ఆలకించిన దాఖలాలు లేకుండా పోయయి... ఆగూడెంలను సందర్శించి గొత్తెకొయలతొ సమావేశమయ్యరు...

ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఏప్రిల్ 24

8



## మహిళ కడుపులో నుంచి 4 కిలోల ఫైబ్రాయిడ్ తొలగింపు



8

- భద్రాచలం నీల నర్సింగ్ హోమ్ లో శస్త్రచికిత్స విజయవంతం
- గైనకాలజిస్ట్ కొమ్మూరు శ్రావణి బృందం అద్భుత ప్రతిభ

## తీరిన గిరిజనుల తాగినీటి కష్టాలు..



6

- గ్రామస్తుల్లో ఆనందం వెల్లువ..
- బాలవికాస సంస్థ సహకారంతో కాఫీడ్ సంస్థ సేవా కార్యక్రమం విజయవంతం.

**ఏప్రిల్ 24 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం దూర ప్రాంతంలో గిరిజనులకు తాగునీటి కష్టాలు తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థ, బాలవికాస (వరంగల్) సంస్థ సహకారంతో నాలుగు గ్రామాల్లో ఏర్పాటు చేసిన బోర్వెల్స్ ను ఈరోజు ఘనంగా ప్రారంభించారు.

# ఆర్టీసీ సమ్మెకు మద్దతుగా

- **మహమ్మద్ ఖైరుద్దీన్ – ప్రజాపక్షం సామాజిక కార్యకర్త,**

**డీ డీ 9 వార్త, ములుగు :**
వరంగల్‌కు చెందిన ప్రజాపక్షం సామాజిక కార్యకర్త మహమ్మద్ ఖైరుద్దీన్ ఆర్టీసీ కార్మికుల సమ్మెకు పూర్తిగా మద్దతు ప్రకటించారు. కార్మికులు చేస్తున్న ఈ పోరాటం న్యాయమైనదని, వారి డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న హామీని వెంటనే అమలు చేయాలని, కార్మికుల వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక ఒత్తిడులను ప్రభుత్వం గుర్తించాలని సూచించారు.

ఇటీవల జరిగిన ఆత్మహత్యా యత్నాలపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు చాలా బాధాకరమని, ఇకపై అలాంటివి జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మహమ్మద్ ఖైరుద్దీన్ మద్దతు ఆర్టీసీ కార్మికులకు ఒక నైతిక బలం. ఇప్పుడు ప్రభుత్వం స్పందించి, కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ఈ ఆత్మహత్య మరణానికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, బాధిత కుటుంబానికి కనీసం ₹2 కోట్లు పరిహారం వెంటనే ప్రకటించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా, కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని సూచించారు. ముగింపు ఈ సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే, ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరించడం అత్యవసరం. అదే నిజమైన ప్రజా పాలనకు సూచిక.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ప్రభుత్వ హత్యే

- **ప్రభుత్వ నియంత పోకడకు పరాకాష్ట**

**డీ డీ 9 వార్త, ములుగు :**
నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ మృతి ప్రభుత్వ చేసిన హత్యే నని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య హెచ్చరించారు. ఈ సంఘటన ప్రభుత్వ నియంత పోకడకు పరాకాష్ట అని విమర్శించారు.



ఆర్టీసీ కార్మికులు గత రెండున్నర ఏండ్లుగా ప్రభుత్వం తో చర్చలు జరిపిన పట్టించుకొకపోవడం వల్లనే గత నెల రోజుల క్రితం సమ్మె నోటీస్ ఇచ్చి కార్మికులు సమ్మెకు దిగారని అన్నారు. చర్చల పేరుతో కాలయాపన చేసే కుట్రలో భాగంగానే మనో వేదనకు గురైన నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకొని కాలి చనిపోవడం ప్రభుత్వ కుట్రలో భాగమేనని విమర్శించారు. శంకర్ గౌడ్ మరణం దురదృష్టకరమని .ఆయన మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు . తోటి కార్మికుల హక్కుల సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానం చేసుకున్న ఆ వీరుడి మరణం ఎంతో త్యాగనిరతి అని కొనియాడారు.ఈ సంఘటనతో కలత చెందిన రంగారెడ్డి జిల్లాకు చెందిన మరో కార్మికుడు, భూపాలపల్లి డిపోకు చెందిన రవీందర్ రెడ్డి అనే కార్మికుడు ఆత్మహత్య యత్నానికి పాల్పడడం వంటి సంఘటనలు ప్రభుత్వ నిర్లక్ష ధోరణికి నిదర్శనమని ఆరోపించారు. శంకరగౌడ్ మృతితో నైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆర్టీసీ కార్మికుల పట్ల శిత్తశుద్ధితో డిమాండ్ల పరిష్కారం కోసం పని చేయాలని డిమాండ్ చేసారు.. మృతుడు శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం తో పాటు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని అన్నారు. ఈ సంఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనల వల్ల జరిగే శాంతి భద్రతల సమస్యకు ప్రభుతమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించాలని క్షణికావేశాలతో ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడి దిక్కు లేనివారు అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే.

- **రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసీ కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారు.**




**డీ డీ 9 వార్త, ములుగు :**
ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ గారి పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆరోపించారు. ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై శాంతియుతంగా ధర్నా రాస్తారోక నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ గారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలి.

అలాగే శంకర్ గౌడ్ గారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నా, కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం వల్లే ఇవాళ ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితులు చూస్తున్నాం.

అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసీ కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోంది.

ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి.

రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి ఉంటుంది ఆయన ప్రభుత్వంపై నిప్పులు చెరిగిగారు.

తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు.

ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి. మీ పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుంది ఆయన అన్నారు.

ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అసమర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ మనమంతా కలిసి సంఘటితంగా ఉద్యమిద్దాం తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, పోమ నాయక్, ముంజల బిక్షపతి, బైకాని ఓదెలు, పైడిమల్ల భాస్కర్, అనుమల సురేష్, గొర్రె సమ్మయ్య, గరిగే రఘు, లైసెట్టి రవి రామన్, దూడ బోయిన శ్రీనివాస్, వాంకుడోతు రాందాస్, బాలు, సోషల్ మీడియా అధ్యక్షుడు నాజర్ ఖాన్, కవ్వంపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయి

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 25:**
ఈరోజు స్థానిక గోదావరిఖని గంగానగర్ లోని శ్రీ అతిధి ఫంక్షన్ హాల్ లో 4,5 మరియు 7 డివిజన్ లో ఉన్నటువంటి అంగన్వాడి పిల్లలకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా స్కూల్ రెడీనెస్ మేళ (ఎస్ ఆర్ ఎమ్)నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో 5 వ డివిజన్ కార్పోరేటర్ మాటూరి సత్యప్రసాద్, మరియు 4 వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు, 7 వ డివిజన్ కార్పొరేటర్ వేగోలపు రమాదేవి శ్రీనివాస్ మరియు జనగామ సెక్టార్ సూపర్ వైజర్ సరస్వతి జవాహర్ నగర్ సూపర్వైజర్ శీరిన్ మరియు రామగుండం ప్రాజెక్టు సూపర్ వైజర్స్ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా ప్రథమ్ విద్యా ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ మిట్టపల్లి లిటిల్ మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలకి ఈ యొక్క బాలమేల /స్కూల్ రెడీనెస్ మేళాను నిర్వహించుకోవడం ద్వారా పిల్లలు గత సంవత్సర కాలంలో నేర్చుకున్నటువంటి విషయాలను మర్చిపోకుండా ఉండడానికి వాళ్ళు ఎంత మేరకు నేర్చుకున్నారు అనే విషయాలను అర్థం చేసుకోవడానికి కొన్ని కార్యకలాపాల స్టాళ్లునీ ఏర్పాటు చేసుకొని పిల్లలకి శారీరిక అభివృద్ధి మానసిక అభివృద్ధి పూర్వ గణిత అభివృద్ధి భాషా వికాసం లాంటి డెవలప్మెంట్ పైన ఆక్టివిటీ చేపించి ఒక అసెస్మెంట్ కార్డు ద్వారా వారి తల్లిదండ్రులకు సమక్షంలో ఆ యొక్క రిపోర్ట్ కానీ ఇవ్వడం జరిగిందని అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సి డి పి ఓ మేడం అలేఖ్య మరియు కార్పొరేటర్లు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరు కూడా అంగన్వాడి యొక్క సేవలను తెలుసుకోవాలని ఆరు సంవత్సరాల పిల్లల్ని ప్రతి ఒక్కరు కూడా అంగన్వాడి సెంటర్ పంపించాలని అక్కడ ఆటపాటలతో విద్య చెప్పడం జరుగుతుందని కావున ఈ యొక్క సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని చెబుతూ అలాగే రామగుండం సి డి పి ఓ మరియు అంగన్వాడి సూపర్వైజర్ల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నటువంటి టీచర్లను మరియు ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారిని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో 5 డివిజన్ కార్పొరేటర్ మాటూరి సత్య ప్రసాద్, 4 డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు, 7 డివిజన్ కార్పొరేటర్ వేగోలపు రమాదేవి శ్రీనివాస్, సి డి పి ఓ మేడం అలేఖ్య ప్రతం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ మాస్టర్ ట్రైనర్ మిట్టపల్లి లిటిల్ జనగామ.2 అంగన్వాడీ టీచర్ బి. రాజ్యలక్ష్మి, జవహర్ నగర్ సెక్టార్ కె. నర్మద, తారకరామనగర్.2 టీచర్ బి. మంజుల, ఐబి కాలనీ టీచర్ బి. సరోజ, , కె.తిరుమల, రమాదేవి మరియు సెక్టరసంబంధించినటువంటి అంగన్వాడి టీచర్లు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఎంపీడీవోగా వరుణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**గోవిందరావుపేట, ఏప్రిల్ 24 (డిడి 9వార్త)**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో,సిహెచ్ వరుణ్ కుమార్ అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. నలభై ఐదు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం, ఇంతకుముందు ఇంచార్జ్ ఎంపీడీవోగా పనిచేసిన మమత నుండి బాధ్యతలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఎంపీడీవోకు అభినందనలు తెలియజేశారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని వరుణ్ కుమార్ తెలిపారు.





# మే 24న సుల్తానాబాద్‌లో ఏఐటీయూసీ మహాసభలు

- కార్మికులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలి – కడారి సునీల్ పిలుపు

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 24 (డిడి9 వార్త):**

ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలను మే 24న సుల్తానాబాద్‌లో ఘనంగా నిర్వహించాలని జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునీల్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు వైవి రావు అధ్యక్షతన సెంటినరీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది.

సమావేశంలో మహాసభల నిర్వహణపై కీలక తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. రాష్ట్ర మహాసభలు ఆగస్టులో కరీంనగర్‌లో, జాతీయ మహాసభలు నవంబర్‌లో కర్ణాటకలో జరగనున్న నేపథ్యంలో జిల్లా, మండల, నగర స్థాయి మహాసభలను వెంటనే నిర్వహించాలని నిర్ణయించారు.

సుల్తానాబాద్‌లో జరగనున్న మహాసభలను విజయవంతం చేసేందుకు ఉద్యోగులు, కార్మికులు, వ్యాపార వర్గాలు సహకరించాలని కడారి సునీల్ కోరారు.

ఈ సమావేశంలో పూసల రమేష్, శనిగరపు చంద్రశేఖర్, అబ్దుల్ కరీం, జోగుల రామస్వామి, వైనాల రవి, కడారి తిరుపతి, రెడ్డపాక లక్ష్మణ్, నాంసాని శంకర్, పి. రాయమలు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ మృతి చెందడం దారుణం

- రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి.
- బి.ఆర్.ఎస్ నాయకులు సుడి శ్రీనివాస్ రెడ్డి

**గోవిందరావుపేట, ఏప్రిల్ 24 (డి డి 9 వార్త)**

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఘటనపై రాజకీయ విమర్శలు ముదురుతున్నాయి. మండల కేంద్రంలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ నేత సుడి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు.

నర్సంపేట బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, 80 శాతం కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం దారుణమని తెలిపారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొండివైఖరి కారణంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.

ఈ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబ సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని, ఇకపై కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా పోరాటం కొనసాగించాలని సుడి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శంకర్ గౌడ్ మృతి ఘటనతో రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

# ఆర్టీసీ సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఐ ఎఫ్ టీ యు, నిరసన

- ఆత్మహత్యలు కాదు పోరాడి సాధించుకుందాం కార్మిక వర్గానికి ఐ కృష్ణ. పిలుపు.

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 25:**

ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండు రోజులు పూర్తి చేసుకున్నది. మూడవ రోజుకు చేరుకోనున్నది అయితే సమ్మె విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కానీ సంబంధిత ఆర్టీసీ సంస్థ యాజమాన్యం కానీ కనీస స్థాయిలో కూడా స్పందించిన దాఖలాలు లేవు. ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా బాధ్యతరాహిత్యం గా వ్యవహరిస్తుందనీ. వెంటనే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గోదావరిఖని




పైలాన్ చౌరస్తా వద్ద ఐ ఎఫ్ టీ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ. మాట్లాడుతూ..ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరాకరణ వైఖరిని కలిగి ఉన్నదనీ. ప్రజా శ్రేయస్సు రాష్ట్ర ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని సమ్మెలో ఉన్న కార్మికులకు నాయకత్వం వహిస్తున్న కార్మిక సంఘాల జేఏసీ నాయకత్వాన్ని చర్చకు ఆహ్వానించి కార్మికుల డిమాండ్ల పరిష్కారం దిశగా ఆలోచించే స్థితిలో ప్రభుత్వ ఉన్నట్లు గా కనపడడం లేదన్నారు. సమ్మె ప్రారంభమైన రెండవ రోజునే తమ డిమాండ్ల పరిష్కారం కోసం వరంగల్ జిల్లా నర్సంపేటలో ఒక డ్రైవరు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఖమ్మం కు చెందిన భద్రాచలం డిపో డ్రైవరు గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు.

ఆర్టీసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ కార్మికుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐ ఎఫ్ టీ యు డిమాండ్ చేస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మెను చేయాలని లేని పక్షంలో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐ కృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిల్లా నాయకులు ఐ రాజేశం, ఎం దుర్గయ్య, ఎం కొమరయ్య, ఎడ్ల రవి కుమార్, ఎస్ ప్రసాద్, పోగుల శేఖర్, ప్రభాకర్, ఆర్టీసీ కార్మిక సంఘాల జే ఏ సీ. నాయకులు నాగరాజు, మాతంగి తిరుపతి, సిరికొండ రమేష్ ,ఎస్ఎస్ కుమార్, ఆంజనేయులు, రాయలింగు, రంగన్న, రమేష్, సామెల్ ,ఏవి స్వామి, వెంకటస్వామి. తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెకు బీజేపీ మద్దతు

- శంకర్ గౌడ్ మృతిపై పరిహారం డిమాండ్ – ప్రభుత్వంపై సంధ్యారాణి తీవ్ర విమర్శలు

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 24 (డిడి9 వార్త):**




తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బీజేపీ నేత కందుల సంధ్యారాణి మండిపడ్డారు. గోదావరిఖని బస్ డిపో వద్ద మూడో రోజు కొనసాగుతున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఆమె ప్రభుత్వ తీరుపై తీవ్రంగా విమర్శలు చేశారు.

ఎన్నికల ముందు ఇచ్చిన విలీనం, పీఆర్సీ హామీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తూ, “420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు కార్మికులను పట్టించుకోవడం లేదు” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జీతాలు ఆలస్యంగా చెల్లించడం, బకాయిలు పెండింగ్‌లో ఉంచడం వల్ల కార్మిక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె కొనసాగుతుందని కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేశారు. బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని సంధ్యారాణి భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, ఆర్టీసీ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు.. సర్కార్ చేసిన హత్యే!

# మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు

- రెండేన్నరేళ్లుగా తీరని అన్యాయం.. మనస్తాపంతోనే ఆర్టీసీ కార్మికుడి బలి
- పార్థివదేహాన్ని డిపోకు తీసుకెళ్లనివ్వకపోవడం దుర్మార్గం
- బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం, ఉద్యోగం ఇవ్వాలి: మెచ్చా నాగేశ్వరరావు

**అశ్వారావుపేట:ఏప్రిల్ 24 (డిడి 9 వార్త)**

కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ప్రాణాలను బలితీసుకున్నాయని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA, BRS పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గారు తీవ్రంగా ధ్వజమెత్తారు. శంకర్ గౌడ్ ఆత్మబలిదానంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన,ఇది ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని విమర్శించారు.అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేసి,కార్మికుల కష్టాలను తీరుస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ,రెండున్నరేళ్లుగా వారిని నిలువునా వంచిస్తోందని మండిపడ్డారు.ప్రభుత్వం చేస్తున్న నమ్మకద్రోహాన్ని,నిరంతర వేధింపులను తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఆయన పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి తోటి కార్మికులు నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చాల్సింది పోయి, పోలీసులతో అణచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.తక్షణమే బాధితుడి కుటుంబానికి ఒక కోటి రూపాయల భారీ పరిహారం ప్రకటించడంతోపాటు,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని.డిమాండ్ చేశారు. శంకర్ గౌడ్ అమరుడైన రోజును 'అప్పాయింటెడ్ డే'గా ప్రకటించి ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని, ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన స్పష్టం చేశారు.





# ప్రజల కోసం.. ఆహర్నిశలు సేవాబావం...!!

- **ఉపాదిహామిపనులపై కూలీలతొ వివరాలు తెల్సుకునె,,,**
- **వడదెబ్బకు గురికాకుండా కూలీలకు మజ్జిగ ప్యాకేట్లు,,,**
- **ఎండలొ ఇళ్లనుంచి బయటకు రావద్దు,,,**
- **లింగాల సర్పంచు మొగిలిపెల్లి రవీందర్,,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9వార్త ఏఫ్రిల్ 24**

ప్రజలు బాగుండాలని, వాల్ల క్షేమం కోసం సర్పంచు ఆహర్నిశలు పాటుపడుతున్నారు బాహ్యప్రపంచానికి దూరంగా ఉన్నలింగాల గ్రామపంచాయి అభివృద్దిలోకి రావాలని కృషి చేస్తున్నారు కొడిశలలో చేపట్టిన ఉపాదిహామి పనులు నడుస్తున్నవి సర్పంచు మొగిలిపెల్లి రవీందర్ పనులవద్దకు వెల్లిపరశీలించారు, పనులు ఏవిధంగా చేస్తున్నది పరశీలించారరు,,చేసిన పనులకు పూర్తిగ డబ్బులు వస్తున్నది లేనిది కూలీలను అడిగితెల్సుకున్నారు కూలీలను ఒకదగ్గరికి పిలిసి వాల్లందరికి మజ్జిగ ప్యాకేట్లు పంపిణిచేశారు,,ఎండలతీవ్రత పెరిగింది ఇళ్లనుంచి బయటకు రావద్దు ఏపనులైన సల్లపూటనె ముగించుకోవాలెను వాడదెబ్బకు గుర్రైతె ప్రాణాలకె ముప్పువస్తుంది మీఇళ్లనుంచి ఎవరుకూడ పిల్లలు,,పెద్దలు మహిళలు బయటకు పోవద్దు అనిసూచించారు ఉపాదిహామి పనులు చేసెసమయంలో ఎండవస్తె దగ్గరలో ఒటెంట్ ఏర్పాటు చేయించమని ఈ జి ఎస్ పీల్డ్ అస్టెంట్ కు సూచించెను తయ్యకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు,,ఒక కొడిశలనె కాకుండా లింగాల,,బోటిలింగాల,ఒడ్డుగూడెం గ్రామాలలో సైతం ఈవిధంగా ఉండా లెని సర్పంచు ఈ జి ఎస్ సిబ్బందికి సూచించెను ప్రతిరో జు ఒక గ్రామం సందర్శించి ప్రజల బాగోగులు పరశీలుస్తామని తెలిపారు పనులుకూడా అదెవిధంగా ఉంటాయన్నారు,

# మణుగూరు డిపో ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలిపిన ఆర్ టి సి కార్మికులు..






- **డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని,కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్..**
- **డిపో వద్ద నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కార్మికుల ర్యాలీ, మానవహారం..**
- **కార్మికుల నిరసనకు మద్దతు తెలిపిన అఖిలపక్ష నేతలు.**

**మణుగూరు. ఏప్రిల్ 24**
**(డి డి 9వార్త)**

రాష్ట్రం లో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆర్టిసి కార్మికుల కోసం పొందుపరిచినటువంటి అంశాలను తక్షణమే నెరవేర్చాలనే డిమాండ్ తో ఆర్టీసీ కార్మికులు గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యం లో గురువారం నాడు నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయం విదితమే. శంకర్ గౌడ్ మృతికి నిరసనగా శుక్రవారం నాడు మణుగూరు ఆర్టీసీ బస్సు డిపో వద్ద కార్మికులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అఖిలపక్ష టీడీపీ, సిపిఐ, న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం ఆర్టీసీ కార్మికులు తమ కుటుంబ సభ్యులు,పిల్లలతో కలిసి మండుటెండను సైతం లెక్కచేయకుండా ఆర్టీసీ డిపోవద్ద నుంచి ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా లో మండే ఎండను సైతం లెక్కచేయకుండా పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి మానవహారం నిర్వహించారు.



ఈ సందర్భంగా కార్మిక జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆర్టీసీ సంస్థను ప్రభుత్వం లో విలీనం చేయడంతో పాటు,కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాము ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారు ఎన్నికల మానిఫెస్టో లో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నామని జెఏసి నాయకులు స్పష్టం చేశారు.

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభ నిర్వహణ

**జనగామ ఏప్రిల్ 24(డిడి 9వార్త )బ్యూరో**

నెల్లుట్ల గ్రామ పంచాయతీలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభను సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల ప్రాముఖ్యత, గ్రామాభివృద్ధిలో వాటి పాత్రపై వివరించారు. దేశ ప్రగతికి పంచాయతీ వ్యవస్థ బలంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ AE శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజు, ANM సంపూర్ణ, పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అర్జీ 1జీఎంకు ఎస్‌బీఐ సాలరీ బీమా పత్రాల అందజేత

- **సింగరేణి ఉద్యోగులకు ప్రత్యేక బీమా, బ్యాంకింగ్ సేవలపై అవగాహన**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 24**
**(డిడి9 వార్త):**

రామగుండం ఏరియా 1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్‌ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఉన్నతాధికారులు మర్యాదపూర్వకంగా కలిసి 'సాలరీ ప్యాకేజీ బీమా'కు సంబంధించిన పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..., శాలరీ అకౌంట్ కలిగిన ఉద్యోగులకు బ్యాంక్ అందిస్తున్న బీమా సౌకర్యాలు, ఆధునిక బ్యాంకింగ్ సేవలు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు అందుబాటులో ఉన్న వివిధ సౌకర్యాలపై చర్చించారు.

జీతం ఆధారంగా ఖాతాలను సిల్వర్, గోల్డ్, డైమండ్, ప్లాటినం, రేడియం కేటగిరీలుగా విభజించారు.

ప్రమాద బీమా కింద కోటి రూపాయల వరకు కవరేజ్, ఉచితంగా రూ.10 లక్షల నార్మల్ ఇన్సూరెన్స్, ఏటీఎం కార్డు ఆధారంగా అదనపు బీమా, కుటుంబ సభ్యులకు కూడా రక్షణ వంటి అనేక ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి ఉద్యోగులు తమ శాలరీ అకౌంట్లను ఎస్‌బీఐ ప్యాకేజీకి అనుసంధానం చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్, చీఫ్ మేనేజర్లు ప్రశాంత్ నాయక్, అమిత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- **గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు**

**బోనకల్,ఏప్రిల్ 24,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు నల్లమోతు తిరుపతిరావు పద్మ దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు,ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ముచ్చటిస్తూ వారి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"పేదల కళ్లలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అసలైన లక్ష్యం.సొంతింటి కల ప్రతి పేద కుటుంబానికి చేరవేయడమే మా ప్రభుత్వ సంకల్పం"అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ సర్పంచ్ కొమ్ముగిరి బిక్షం,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్,క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ మేకల శరత్ గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందరావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె కార్మికులకు బిజెపి సంఘీభావం..

**ఏప్రిల్ 24 డిడి9 వార్త వెంకటాపురం.**

సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు వెంకటాపురం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయకుమార్ శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాధన పల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులకు న్యాయమైన డిమాండ్లు ను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. ఎన్ని అవమానాలు ఎదురైనా ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకానికి అండగా నిలిచారని గుర్తు చేశారు. అలాంటి కార్మికుల కష్టాలను అర్థం చేసుకోకుండా వారి డిమాండ్లను నెరవేర్చడానికి ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నదని పండిపడ్డారు. తక్షణమే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అభివృద్ధిలో ఆర్టీసీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని వారిని ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణ



రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో అగ్రభాగాన నిలిచిన ఆర్టీసీ కార్మికులను అద్భుత ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. శాంతియుతంగా సమ్మె చేసే కార్మికుల హక్కులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హరించి వారిపై పోలీసులను ఉపయోగిస్తుందన్నారు. నీడ కోసం టెంటు కూడా వేసుకొని ఇవ్వకుండా పోలీసులు ఆపడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. ప్రభుత్వం స్పందించని ఎడల ఉద్యమాన్ని ఉధృతం చేసే పరిస్థితులు తలెత్తుతాయని అన్నారు.

# తీరిన గిరిజనుల తాగినీటి కష్టాలు..

- **గ్రామస్తుల్లో ఆనందం వెల్లువ..**
- **బాలవికాస సంస్థ సహకారంతో కాఫీడ్ సంస్థ సేవా కార్యక్రమం విజయవంతం.**



**ఏప్రిల్ 24 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం దూర ప్రాంతంలో గిరిజనులకు తాగునీటి కష్టాలు తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థ, బాలవికాస (వరంగల్) సంస్థ సహకారంతో నాలుగు గ్రామాల్లో ఏర్పాటు చేసిన బోర్వెల్స్ ను ఈరోజు ఘనంగా ప్రారంభించారు. పెంక వాగు, బోదాపురం, తోగుబోరు, మరికాల గ్రామాల్లో ఈ బోర్వెల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రారంభ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పెంక వాగు గ్రామంలో ఏర్పాటు చేసిన చేతిపంపును గ్రామ సర్పంచ్ శ్రీమతి శిరీష ప్రారంభిస్తూ..గిరిజన ప్రాంతాల్లో తాగినీటి సమస్యను గుర్తించి ఏర్పాటు చేసిన కాఫీడ్, బాలవికాస సంస్థలను అభినందించారు. ఇంతకుముందు తాగి నీటి కోసం చాలాదూరం ప్రయాణించవలసి వచ్చేదని, చేతి పంపులు అందుబాటులోకి తేవడంతో తమకు సులభంగా త్రాగునీరు అందుతుందని గ్రామస్తులు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాఫీడ్ సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, మౌలిక సదుపాయాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధి ప్రశాంత్, కోఆర్డినేటర్ హనుమంతు, ఉష, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం ప్రాజెక్టుపై కూలిన ప్రభుత్వ కుట్రలు

- **బిఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రిరాజుయాదవ్**



**డీ డీ 9 వార్త, ములుగు :**

పీసీఘోష్ కాలేశ్వరం పై ఇచ్చిన నివేదిక ఆధారంగా తెలంగాణరాష్ట్రాన్నిసాధించిన తొలిముఖ్యమంత్రి కెసిఆర్ మరియు మాజీమంత్రి హరీష్ రావు గారిపై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పును బిఆర్ఎస్ పార్టీతరపునస్వాగతిస్తున్నామని మొర్రిరాజుయాదవ్ అన్నారు. ఈకాంగ్రెస్ ప్రభుత్వం కావాలనికెసిఆర్ ప్రతిష్ట దెబ్బతీయాలని దురుద్దేశంతో కక్షపూరితంగానే కాలేశ్వరం కూలేశ్వరంఅయిందని దుష్ప్రచారాలు చేసి 6గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిప్రజలనుమోసంచేసి అధికారంలోకివచ్చారు కానీ ప్రభుత్వంఎన్ని కుట్రలుచేసిన కెసిఆర్ హరీష్ రావు లాంటి నాయకులను ఎన్నిఇబ్బందులకుగురిచేసిన న్యాయస్థానాలముందు నిలువలేక పోతున్నాయి దానికిని దర్శనమే ఈరోజు పిసిఘోష్ నివేదిక హైకోర్టులో నిలబడలేకపోవడంఅని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లోవస్తున్న వ్యతిరేకతనుఇచ్చిన చూసి హామీలను అమలు చేయలేకనే ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం కాలేశ్వరంప్రాజెక్ట్ గూర్చి కెసిఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంఏర్పడితే నీళ్లురావు కరెంటురాదు అని అసెంబ్లీలో ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర పాలిత నాయకులుఅవహేళన చేస్తే తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనేని నాదంతో రాష్ట్రాన్ని సాధించి బీడువారిని తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా సస్యశ్యామలం చేసి రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి నీళ్లిచ్చి, రైతుబంధు,రైతుబీమా లాంటి అనేక పథకాలు పెట్టి రైతే రాజు అనేనినాదంతో రైతునురాజుగాచేసిన మహనీయుడు కేసీఆర్. అలాంటి నాయకుడు పై అబండాలేస్తూ బురద చల్లే ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గం. ఆరోజు అసెంబ్లీ ఎలక్షన్లలో గెలువమని దురుద్దేశంతోనే కెసిఆర్ పై కాలేశ్వరం కూలిపోయిందని అబద్ధపు ప్రచారం చేసింది కాలేశ్వరం ప్రాజెక్ట్ లో మేడిగడ్డ ఒక భాగం మాత్రమే అందులో రెండుపిల్లర్లు కూలిపోతేగత రెండున్నర సంవత్సరాలుగా రిపేర్ చేయకుండా కెసిఆర్ పై అబాండాలు వేస్తూ కాలయాపన చేస్తుంది ఈకాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే ఎన్నడో మరమ్మత్తులుచేసేవారు కానీ మరమ్మత్తులుచేయకుండా కేసీఆర్ నుబదనంచేయడం కోసమే కాలేశ్వరంప్రాజెక్టు ఒకబూచిగాచూపెట్టే ప్రయత్నం చేస్తుందిఅనిఅన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతాంగ ప్రయోజనాలు కాకుండా రాజకీయ ప్రయోజనాలకోసంచూస్తుంది ఈప్రభుత్వంఎన్నికుట్రలు బాధనాములుచేసినా కెసిఆర్ హరీష్ రావు, మా నాయకులను కుట్ర పూరితంగాఇరికించాలని చూసినా అవి కోర్టుల్లో నిలబడకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలు ఇది ప్రజా పాలన కాదు ప్రజలను వంచించిపబ్బం గడుపుకునే ప్రభుత్వమని ప్రజలు అనుకోవడం రాబోయేరోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి రావడానికి సూచనలు అనిఅన్నారు. ఇప్పటికైనా ప్రజలను తప్పుదోవపట్టించే కుట్ర పూరిత చర్యలు మానుకుని ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయాలని కోరారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మొర్రిరాజుయాదవ్అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్ మరియు జిల్లా యువజన విభాగం అధికార ప్రతినిధి రేణిగుంట్ల సురేష్ యువజన నాయకుడు మహమ్మద్ చోటు తదితరులు పాల్గొన్నారు.




# రాయినిగూడెంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్

**డీ డీ 9 వార్త, ములుగు :**

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో ములుగు మండలం రాయినిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం లో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లో భాగంగా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,రైతుసాగు చట్టాల గురించి, కార్మిక చట్టాల గురించి, కౌలుదారు చట్టం గురించి వివరించి, భూములు కొనేటప్పుడు అ భూమి పై ఏమైన కేసులు, అప్పులు, తనకాలు ఉన్నాయా అని జాగ్రత్తలు చూసి కొనాలని, అలాగే ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాలుగు చంద్రయ్య, పారా లీగల్ వాలంటీర్ బాబు మరియు రైతులు పాల్గొన్నారు.



# సేవాలాల్ దేవాలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

**డీ డీ 9 వార్త, ములుగు :**

24.04.2026 రోజున ములుగు జిల్లా కేంద్రంలో గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ గారి అధ్యక్షతన బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ దేవాలయం నిర్మాణ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది.

అధ్యక్షులు:భానోత్ రవి చందర్

గ్రంథాలయ సంస్థ చైర్మన్ ములుగు జిల్లా

గౌరవ అధ్యక్షులుగా: పోరిక గోవింద నాయక్

ఉపాధ్యక్షులు:బానోత్ భాస్కర్, భూక్య రాజు నాయక్, రసపుత్ సీతారాం నాయక్, పోరిక రాజు నాయక్, పోరిక జయరాం నాయక్

ప్రధాన కార్యదర్శిగా: పోరిక రాహుల్ నాయక్

సమన్వయకర్త &ఆడిటర్: పోరిక మోహన్ లాల్, జి కిషన్.

కార్యదర్శులుగా బానోత్ సునీల్, బానోత్ రాము, రాజు, భూక్య కుమార్, అజ్మీరా రాజు, లావుడియా రమేష్, పోరిక సారయ్య, పోరిక దేవేందర్,అజ్మీర అజయ్ నాయక్, జోషి, ఇస్రా, రతన్ సింగ్, రాజు నాయక్, రమేష్, బద్రు ధారాసింగ్ బాలు నాయక్ అరుణ్ కుమార్ దేవీలాల్ గూగుల్ రాందేవ్ ప్రతాప్ సింగ్ భూక్య విజయ్ రాజు నాయక్ కిషోర్ రంజిత్ నాయక్ , బానోత్ వెంకన్న,కార్యదర్శులుగా ఎన్నుకున్నారు.

ప్రచార కార్యదర్శిగా:భూక్య విజయ్ కుమార్

కోశాధికారి:అంగోత్ రాజు

పోరిక రఘురాం, ధరావత్ సాంబయ్య, ఆంగోతు వినాయక్.

నూతన కమిటీ ఎన్నుకోవడానికి సుమారు ములుగు జిల్లాలో ఉన్న బంజారా కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులు బంజారా కుల సంఘ నాయకులు పాల్గొని కమిటీని ఎన్నుకోవడం జరిగింది సుమారుగా ఈ కమిటీ ఎన్నుకోవడానికి 200మంది పాల్గొనడం జరిగింది.

# ఏరియా ఉపరితల జనరల్ అసిస్టెంట్ ఖాళీల భర్తీలో మణుగూరు ఏరియా కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి..

- సింగరేణి C & MD డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతికి వినతిపత్రం అందజేసిన ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి..




మణుగూరు, ఏప్రిల్ 24 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు సింగరేణి ఏరియా ఉపరితల విభాగాలలో ఏర్పడిన జనరల్ అసిస్టెంట్ ఖాళీలను యాజమాన్యం గుర్తించి వాటి భర్తీ కోసం ఆసక్తి ,అర్హత ఉన్న జనరల్ అసిస్టెంట్ కార్మికుల నుంచి సింగరేణి వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వాటి భర్తీ లో మణుగూరు ఏరియా లో కొండాపురం భూగర్భ గని పేరిట పని చేసే జనరల్ అసిస్టెంట్ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిన తర్వాత మిగతా ఖాళీలు ఇతర ఏరియాలలో ఆసక్తి, అర్హత ఉన్న వారితో భర్తీ చేయడం లో చొరవ చూపాలని సింగరేణి సంస్థ చైర్మెన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి కి మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్ కు ఆయన వెళ్ళి వినతి పత్రాన్ని అందించారు. ఏరియా నందు నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధన కత్తి మీద సాము వలే ఉన్నప్పటికీ ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ నిర్దిష్టమైన ప్రణాళికలు, దిశానిర్దేశం, ప్రత్యేక చొరవ కార్మికులు, అధికారులు సమిష్టి కృషితో ప్రతి ఏటా నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలు సాధిస్తూ ఏరియా అద్భుతమైన లాభాలను సాధిస్తున్నందున ఏరియా యువ కార్మిక వర్గ కష్టార్జితాన్ని ప్రత్యేక సందర్భంగా గుర్తించి మణుగూరు ఏరియా ఉపరితల జనరల్ అసిస్టెంట్ ఖాళీలను మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని కార్మికులతో భర్తీ చేయాలని వినతి పత్రం లో పొందు పరచి అందించారు. కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాలలో ఉన్న జనరల్ అసిస్టెంట్ ఖాళీలను భర్తీ చేయడం కోసం జనవరి నెలలో ప్రత్యేక సందర్భంలో యాజమాన్యం కొత్తగూడెం రీజియన్ లో పని చేసే జనరల్ అసిస్టెంట్ ల నుంచే దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అదే తరహాలో ప్రతి ఏటా గణనీయమైన లాభాలు సాధించి పెడుతున్న మణుగూరు ఏరియా కార్మికులకు కూడా ప్రత్యేక సందర్భాన్ని కల్పించాలని తెలిపారు. గతంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణి లో గుర్తింపు కార్మిక సంఘం గా కొనసాగిన సమయంలో ఏ ఏరియాకు చెందిన ఉపరితల జనరల్ అసిస్టెంట్ ఖాళీలను ఆ ఏరియా వారితో 5సంవత్సరాల నిబంధన లేకుండా భర్తీ చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. మెడికల్ పరీక్షలు పూర్తి చేసుకొని ఉద్యోగ నియామకం కోసం మణుగూరు ఏరియా కు చెందిన కార్మిక పిల్లలు ఎదురు చూస్తున్నారని వారందరికీ త్వరగా పోస్టింగ్ ఆర్డర్ లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. చార్జర్ సేఫ్టీ ల్యాంపు పోస్ట్ ఖాళీల భర్తీ కోసం విధి విధానాలను త్వరితగతిన రూపొందించి ఏరియా పోస్ట్ లను భర్తీ చేయాలని తెలిపారు. వాటితో పాటు మరికొన్ని సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం రూపంలో పొందుపరచి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్ కుమార్, పి కె నాగరాజు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో ప్రైవేట్ స్థాయిలో విద్యాబోధన

గోవిందరావుపేట, ఏప్రిల్ 24 (డి డి 9 వార్త)

తాడ్వాయి ప్రాజెక్ట్ పస్రా సెక్టర్ పరిధిలోని గ్రామపంచాయతీ స్థాయి అంగన్వాడీ కేంద్రాలను సమన్వయం చేస్తూ గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రంలో "పాఠశాల సంసిద్ధత మేళా", గ్రాడ్యుయేషన్ డే మరియు ఈ. సి. సి. ఈ.డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా మహిళా, శిశు అభివృద్ధి అధికారి (డీడబ్ల్యూఓ) ప్రేమలత హాజరయ్యారు. పస్రా గ్రామ సర్పంచ్ భూక్యా సుమలత అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా నాణ్యమైన విద్య అందిస్తున్నాయని తెలిపారు. ఆటలు, పాటల ద్వారా చిన్నారులకు సులభంగా విద్యాబోధన జరుగుతోందని చెప్పారు.

అలాగే గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని అక్కడే తీసుకోవాలని సూచించారు. ప్రథమ్ మాస్టర్ ట్రైనర్ అనిల్ పిల్లల ఐదు అభివృద్ధి అంశాలపై వివిధ ఆటలను నిర్వహించగా, చిన్నారులు చురుకుగా పాల్గొన్నారు.

ఇంచార్జి సీడీపీఓ విజయ మాట్లాడుతూ, పిల్లలు ఆటలు, పాటలు, కథలు, సంభాషణ, పూర్వ గణిత భావనలతో తల్లిదండ్రులను ఆకట్టుకున్నారని తెలిపారు. భాషా,




మేధస్సు, సామాజిక మరియు సృజనాత్మక అభివృద్ధిపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా చిన్నారులకు రిపోర్ట్ కార్డులను డీడబ్ల్యూఓ ప్రేమలత, సర్పంచ్ భూక్యా సుమలత, సీడీపీఓ విజయ, సూపర్వైజర్ శారదా, పంచాయతీ కార్యదర్శి సతీష్ చేతుల మీదుగా అందజేశారు. ప్రీస్కూల్ విద్యా సామగ్రి ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారద, టీచర్లు పద్మ రాణి, భాగ్య, పద్మావతి, సరిత,రమాదేవి, ఊర్మిళ, సుశీల, సునీత, జ్యోతి ఆయాలు, తల్లిదండ్రులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీర్‌లో ఈ నేల 26న హిందూ సమ్మేళనం

- ముఖ్య అతిథిగా హాజరవనున్న
- శ్రీశ్రీశ్రీ అంబాత్రయక్షేత్ర శక్తిపీఠం బిజ్వార్ ఉటుకూర్‌కు చెందిన ఆదిత్య పరాశ్రీ స్వామిజీ
- హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన
- మాజీ కార్పొరేటర్ బుర్రసాగర్ గౌడ్

రాజేంద్రనగర్ ఏప్రిల్ 24 డి డి 9 వార్త

జాగీర్,ప్రశాంత్ నగర్ కాలనీలోని విజయలక్ష్మి గణపతి ఆలయంలో ఈ నెల 26వ తేదీ ఆదివారం జరగనున్న హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందని 20వ వార్డు మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్ గౌడ్ స్పష్టం చేశారు.ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ అంబాత్రయక్షేత్ర శక్తిపీఠము బిజ్వార్ ఉటుకూర్‌కు చెందిన ఆదిత్య పరాశ్రీ స్వామిజీ,వక్త దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి మరియు విద్యాభారతి సంఘ ప్రచారకులు లింగం సుధాకర్ రెడ్డి,సంవిత్ కేంద్ర సేవిక సమితి కార్యకర్త మరియు మహిళా వక్త బుద్ధరాజు రాజేశ్వరి హాజరై ప్రసంగించనున్నారు. హిందూ సమ్మేళన అధ్యక్షుడు హరీశ్వర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నరసింహ, రాజేష్ బాబు ఆధ్వర్యంలో హిందూ బంధువుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ప్రతి ఇంటి నుంచి ప్రతి హిందువు మన సంస్కృతి పరిరక్షణకు కట్టుబడి ఉండాలని,ఈ సమ్మేళనం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. గుడులు,పాఠశాలలు, బస్తీలు,కాలనీల నుండి కళాకారులకు వేదిక కల్పిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ హిందూ సమ్మేళనానికి యువత,పెద్దలు ,మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి హిందూ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.





# 'ఆహా'లో భద్రాద్రి వైభవం..

- 'భద్రాద్రి క్షేత్ర దర్శిని' డాక్యుమెంటరీ
- ఆవిష్కరించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం, ఏప్రిల్ 24 (డిడి9 వార్త)

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దివ్య చరిత్ర ఇప్పుడు దృశ్యరూపంలో భక్తుల ముందుకు రానుంది. క్షేత్ర మహిమాన్విత చరిత్ర ఆధారంగా రూపొందించిన 'భద్రాద్రి క్షేత్ర దర్శిని' డాక్యుమెంటరీని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భద్రాచలం ఆలయ విశిష్టతను, శ్రీ సీతారాముల వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు చేరవేసేందుకు ఈ డాక్యుమెంటరీ ఎంతగానో దోహదపడుతుందని కొనియాడారు. గోదావరి తీరపు పవిత్రతను, రామదాసు భక్తిని, క్షేత్ర విశేషాలను అద్భుతమైన దృశ్య రూపంలో మలిచారని ప్రశంసించారు. భక్తి, సంస్కృతి, చరిత్ర కలగలిసిన ఈ చిత్రం వీక్షకులకు ఒక మధురమైన ఆధ్యాత్మిక అనుభూతిని పంచుతుందని పేర్కొన్నారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'ఆహా' లో ఈ డాక్యుమెంటరీ ప్రసారం కానుంది. ఈ చిత్రానికి కె.సాయిభారతి నిర్మాతగా వ్యవహరించగా, అభిలాష్ దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. ఆలయ చరిత్రను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో సాంకేతిక హంగులతో ఈ డాక్యుమెంటరీని రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఆలయ అభిమానులు పాల్గొన్నారు.



# రామయ్య నిత్యన్నదానానికి రూ.58 వేల విరాళం

భద్రాచలం, ఏప్రిల్ 24 డిడి9 వార్త

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యన్నదాన పథకానికి భారీ విరాళం అందింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంకు చెందిన సుమశ్రీ హంసిత మత్స, ఆమె కుటుంబ సభ్యులు స్వామివారిపై భక్తితో రూ. 58,000 విరాళంగా అందజేశారు. శుక్రవారం భద్రాద్రి చేరుకున్న దాతల కుటుంబం, ముందుగా మూలవిరాట్టును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రామాలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబాను కలిసి విరాళానికి సంబంధించిన నగదును/చెక్కును అందజేశారు. అన్నదానం వంటి పుణ్యకార్యానికి తమ వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా దాతలు పేర్కొన్నారు. దాతలకు ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని, శేషవస్త్రాన్ని అందజేసి ఆశీర్వచనం పలికారు.

# మహిళ కడుపులో నుంచి 4 కిలోల ఫైబ్రాయిడ్ తొలగింపు

**భద్రాచలం , ఏప్రిల్ 24 డిడి9 వార్త,**



భద్రాచలం పట్టణంలోని ప్రముఖ వైద్యశాల నీల నర్సింగ్ హోమ్ డాక్టర్ సుబ్బరాజు హాస్పిటల్ లో వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా వెంకటాపురం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన 45 సంవత్సరాల వయస్సు గల ధనలక్ష్మి అనే మహిళ గత కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది. నొప్పి మరీ ఎక్కువ కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను పాత ఎల్ఐసీ రోడ్డులో ఉన్న నీల నర్సింగ్ హోమ్‌కు తీసుకువచ్చారు.

హాస్పిటల్‌లోని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కొమ్మూరు శ్రావణి వెంటనే స్పందించి బాధితురాలికి వివిధ రకాల పరీక్షలు, స్కానింగ్ నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆమె గర్భాశయంలో అతిపెద్ద ఫైబ్రాయిడ్ (గడ్డ) ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. మహిళ తీవ్రమైన వేదనకు గురవుతుండటంతో ఆలస్యం చేయకుండా ఎమర్జెన్సీగా శస్త్ర చికిత్స చేయాలని డాక్టర్లు నిర్ణయించారు. అత్యంత క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను డాక్టర్ శ్రావణి నేతృత్వంలోని బృందం విజయవంతంగా పూర్తి చేసింది. బాధితురాలి కడుపులో నుంచి సుమారు 4 కేజీల బరువు కలిగిన భారీ ఫైబ్రాయిడ్‌ను తొలగించారు. ప్రస్తుతం మహిళ ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రాణాపాయం నుంచి బయట పడిందని వైద్యులు తెలిపారు. సకాలంలో స్పందించి మెరుగైన వైద్యం అందించిన డాక్టర్ కొమ్మూరు శ్రావణికి, ఆసుపత్రి సిబ్బందికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

- ***రాహుల్ విజ్ఞాన్ లో ఈనెల 26 నుండి వేసవి సెలవుల్లో ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరం..**

**చర్ల, ఏప్రిల్ 24 (డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో శుక్రవారం జరిగిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు విచ్చేశారు. ఈ సందర్భంగా నవీనీకరించిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీలోని మారుమూల ప్రాంతమైన చర్ల గ్రామంలో ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థులకు విద్యనందించి, విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగే విధంగా చేసి, పేద ప్రజల కోసం ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, విద్యార్థులు అన్ని రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉండడానికి కారణమైన గొప్ప సేవా దృక్పథం కలిగినటువంటి వ్యక్తి డాక్టర్ డి. ఎన్ కుమార్ అని వారి సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రాముఖ్యతను, భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ఇటువంటి ఆధునిక వసతులను కల్పించడం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ జి.వర్మ రాజు, వైస్ ప్రిన్సిపల్ ఎం.వి.ఎల్ నరసింహారావు, ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.









# గొత్తికోయలగూడెంపై, ఎస్పీకేకన్ ప్రత్యేక దృష్టి,,,!!

- **గొత్తెకోయలు అడవినరికితె భవిష్యత్ఆగమె,,,**
- **అడవులె అధారం,, మానవునిజీవితం,,**
- **అడవులను నరికితె అందరి భవిష్యత్తు అందకారమె,,,**
- **సమస్యలు చెప్పితె పరిష్కరిస్తాము,,,**
- **మీపిల్లలను చదివించి విజ్ఞాన వంతుల్నిచేయండి,,,**
- **పిల్లలకు చదువుకునె సామాగ్రి పంపిణి,,**
- **గొత్తెకోయలతొ కలిసి ఎస్పి సాపక్తి భోజనం,,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఏప్రిల్ 24**

గొత్తొకోయగూడెంలపై ములుగుజిల్లాఎస్పీకేకన్ ప్రత్యేక దృష్టి పెట్టారు,జిల్లాలోని అన్ని మండలాల్లోని అడవుల సమీపంలొ వాగులు,,తొగులవెంబడి గుడిసెలు వేసుకుని నివశిస్తున్నారు,సమస్యలతొ సతమతం అవుతున్నారు ఎవరికి చెప్పుకునె విధంగా అవగాహనలేకుండా పోయింది చదువు రాక సామాజికపరిజ్ఞానం తెలవక అమాయకంగా జీవిస్తున్నరు అధికారులు కూడవాల్ల మొర ఆలకించిన దాఖలాలు లేకుండా పోయయి,,ఆగూడెంలను సందర్సించి గొత్తెకొయలతొ సమావేశమయ్యరు,,

**అడవినరకద్దు,,అవేమనకు ఆధారం,,,!!**

అడవులను ఆదారంచేసుకుని నివశిస్తున్న అందరు చెట్లను నరకద్దని మనిషికి కావలిన అన్నిరకాలుగా లభిస్తున్నవి సీజన్ను బట్టి ఫలాలు ఇస్తున్నవి అలాంటిచెట్లను నరికితె మీతొ పాటు సమాజంలొ అందరికి వర్షాలు కురవయి పంటలు పండవు కరువొస్తుంది,,ఎన్నొ అనార్థాలు ఏర్పడుతాయి,,అనేకగ్రామాలలొ ప్రజలు ఆకలితొ అలమటిస్తారు,,అన్నవర్గాలప్రజలు కూలీలు ఇబ్బందు పడతారు మీరు అడవిని నరకడం మానేస్తె మీసమస్య లను ప్రభుత్వం పరిస్కరిస్తుంది పోలీసు అధికారుల దృష్టికి తీసుకెల్లితె తాముపరిస్కరిస్తం అని ఎస్పీ కేకన్ తెలిపారు,,

**మీగూడెంలొ ఏసమస్యలైన తీరుస్తం,,!!**

మీగూడెంలలొ ఏసమస్యలైన ఉన్నప్పటికి పరిస్కరిస్తమని తెలిపారు జిల్లాలోని అన్నిమండలాలొ ఉంటున్న గొత్తెకోయకాయలు ఆలొచనచేయలి, మీగూడెంలొ సమస్యలు చూస్తం ఓకొక్కటిగా పరిస్కరిస్తం అని సూచించారు అడవిని నరకమని గొత్తెకోయలతొ హమి తీసుకున్నారు వారితొకలిసి సహయపక్తి బోజనం చేశారు,,పిల్లలకు బోదనేతర సామాగ్రి పంపిణిచేశారు, కొత్తవ్యక్తులెవరు వచ్చిన రానివ్వద్దన్నారు, ఈకార్యక్రమం అన్ని మండలా లకు చెందినపొలీసులు పాల్గొన్నారు,,

# డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి ఆర్టీసీ కార్మికుల నివాళి

- **భద్రాచలంలో నల్లబ్యాడ్జీలతో భారీ నిరసన ర్యాలీ**



**భద్రాచలం, ఏప్రిల్ 24 డిడి9 వార్త**

ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భాగంగా భద్రాచలంలో నిరసన జ్వాలలు మిన్నంటాయి. జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలో ఆర్టీసీ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో కార్మికులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.

నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ అకాల మృతిపై కార్మిక లోకం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. డిపో గేట్ ఎదుట కార్మికులంతా చేరి, శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ మొండి వైఖరి వల్లే కార్మికులు మానసిక వేదనకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె శిబిరం వద్దకు చేరుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ సంఘాల నాయకులు కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. శంకర్ గౌడ్ మృతికి వారు కూడా నివాళ్లర్పించి, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ బరల రమణారావు, నాయకులు కేకే ప్రసాద్, యాకయ్య, ఎంఎస్ రావు, జున్ను రవి, పోకల సురేష్ పాల్గొన్నారు. వీరితో పాటు మహిళా కండక్టర్లు కవిత, డీవీ లక్ష్మి, జ్యోతి, రమాదేవి, కృష్ణవేణి, ఉమారాణి, పద్మావతి, శ్రీలక్ష్మి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పసరలో ఘనంగా హిందూ సమ్మేళనం

**గోవిందరావుపేట, ఏప్రిల్ 24 (డిడి 9 వార్త)**



పసరలో హిందూ సమ్మేళనం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించబడింది. కొండ్రెడ్డి చెన్నారెడ్డి గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హిందూ బంధువులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా సద్గురు లక్ష్మీనారాయణ గురు భవాని పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తన ప్రసంగంలో తెలిపారు. అలాగే, వరంగల్ విభాగ్ కార్యదర్శి – విశ్వ హిందూ పరిషత్,నందల చందర్ బాబు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ హిందువుల ఐక్యత సమాజ బలోపేతానికి అత్యంత అవసరమని అన్నారు. యువత ధార్మిక చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సేవికా సమితి రమాదేవి, కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళలు సంస్కృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, పాల్గొన్న వారిలో ధార్మిక చైతన్యం స్పష్టంగా కనిపించింది. సభలో పలువురు ప్రముఖులు హాజరై హిందూ సమాజ బలోపేతంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, చివర్లో నిర్వాహకులు హాజరైన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.





# నర్కుడలో ఈదురుగాలులతో భారీ వర్షం

- **గోడలు కూలాయి ప్రాణనష్టం తప్పింది**
- **బాధితులకు అండగా ఉంటా,ఇళ్లు కట్టిస్తా అని**
- **గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ హామీ**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 24 డిడి 9 వార్త**

శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో గురువారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఈ వర్షం కారణంగా కొన్ని ఇళ్ల గోడలు కూలిపోవడంతో స్థానికులకు ఆస్తి నష్టం సంభవించింది. ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలిసిన వెంటనే నర్కుడ గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.వారికి మనోధైర్యం నింపుతూ, ప్రభుత్వం సహకారంతో సాధ్యమైనంత త్వరగా ఇళ్లు నిర్మించి అందిస్తామని హామీ ఇచ్చారు.